


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**నిజామాబాద్ కామారెడ్డి**



శనివారం 28 ఫిబ్రవరి 2026 5 పేజీలు


## అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### - వేసవిలో దాహార్తి సమస్య తలెత్తకూడదు

### - అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీ.సీ హాల్ లో శుక్రవారం వారు సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై, నగర ప్రగతిపై సమీక్ష జరిపారు. ఆయా శాఖల వారీగా మంజూరైన పనుల గురించి ప్రస్తావిస్తూ, ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయి, ఏ మేరకు నిధులు ఖర్చు చేశారు, ఎక్కడెక్కడ సదుపాయాల పునరుద్ధరణ జరిగింది తదితర వివరాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలు డివిజన్లలో సీ.సీ, బీ.టీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు, రోడ్ల నిర్మాణాలు పెండింగ్‌లో ఉండగా, వాటిని వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. ముఖ్యంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఎక్కడ కూడా దాహార్తి సమస్య నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అమృత్ పథకం కింద కొత్తగా 18 మంచి నీటి ట్యాంకులకు గాను 14 ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభం (మిగతా 2లో)

## రాబోయే పుష్కరాలకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలి

### - పనుల నివేదికను అధికారులు సిద్ధం చేయాలి

### - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య రెంజల్**

2027 లో రాబోయే పుష్కరాల సమయంలో కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి వద్ద ఏర్పాట్లను పూర్తి స్థాయి లో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగ మ గోదావరి నది పరివాహక పుష్కర ఘట్ల ప్రాంతాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. 2027 లో పుష్కరాలు రానున్న సందర్భంగా కందకుర్తి త్రివేణి సంగమ గోదావరికి భక్తులు భారీ ఎత్తున రావడం జరుగుతుందని వారికి ఎటువంటి లోపాలు లేకుండా ఉండేందుకై ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో నివేదికను తయారుచేసి, పనుల నిర్వాహనను చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా మరుగుదొడ్లు, పుష్కర ఘాట్లు, విఐపిల ఘాటు ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా(మిగతా 2లో)



## అర్హులైన నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల యువతకు భారత వైమానిక దళంలో చేరేందుకు సువర్ణా వకాశం లభించిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆధ్వర్యంలో 12 ఎయిర్మెన్ సెలక్షన్ సెంటర్ ద్వారా అగ్నివీర్వాయు నియామకానికి ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించబడుతుందని, ఈ రిక్రూట్‌మెంట్ ర్యాలీ 08 మార్చి 2026 నుండి 18 మార్చి 2026 వరకు ఆచార్య నాగార్జున్నా యూని వర్సిటీ , గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అర్హత కలిగిన యువకులు, యువతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ,అభ్యర్థులు అర్హత ప్రమాణాలు, అవసరమైన పత్రాలు, ఇతర వివరాల కోసం భారత వైమానిక దళ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు. https://అగ్నిపాత్వయు.cdac.in ఈ విషయాన్ని జిల్లా ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని, ముఖ్యంగా అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## విద్యా బోధనపై తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

**సూర్య రెంజల్**

ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల యొక్క విద్యా బోధన తీరుపై బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తనిఖీ చేపట్టారు. శుక్రవారం రెంజల్ మండలం లోని కందకుర్తి లోని ఉర్దూ ప్రైమరీ పాఠశాలలో మరియు అంగన్వాడి పాఠశాలలోని విద్యార్థుల యొక్క విద్య బోధన తీరుపై ఆయన తనిఖీ చేసి వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు విద్య బోధన చేస్తున్నటువంటి విధానాన్ని, బేస్ లైన్ టెస్ట్ పరీక్ష విధానాన్ని, పిల్లల శారీరక ఎదుగుదల మరియు బోధన తీరును పరిశీలించినట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి చిన్నారులకు అందిస్తున్న పోషక ఆహారా పదార్థాల వివరాలను తెలుసుకున్నారు. ఆయన వెంట తహసిల్దార్ శ్రవణ్ కుమార్, సర్పంచ్ షేక్ గియాసోద్దీన్, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు ఉన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టాలి

### - కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించబడింది. జిల్లాలో ఇసుక తవ్వకాలు, రవాణా, ప్రభుత్వ ఆదాయం పెంపు మరియు అక్రమ తవ్వకాల నియంత్రణపై సమగ్రంగా చర్చించిన అనంతరం కలెక్టర్ గారు కఠిన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఇసుక బుకింగ్ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో "మానా ఇసుక వాహనం" యాప్ ద్వారానే జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆఫ్‌లైన్ బుకింగ్ అనుమతించబడదని స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా పారదర్శకత పెరిగి ప్రభుత్వానికి గరిష్ట ఆదాయం లభిస్తుందని తెలిపారు.మంజీరా నది పరివాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్ గారు, ప్రస్తుతం మంజీరా నదిలో ఐదు ప్రభుత్వ రీచ్‌లు అనుమతించబడినప్పటికీ అవి పర్యావరణ అనుమతులకు లోబడి ఉండాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల నుండి అవసరమైన పర్యావరణ క్లియరెన్సులు పొందిన తర్వాత మాత్రమే ఆ రీచ్‌లలో ఇసుక తవ్వకాలు నిర్వహించడానికి అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతులు లేకుండా (మిగతా 2లో)



# అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

అయ్యాయని, మిగితా నాలుగు ట్యాంకుల పనులను కూడా త్వరగా జరిపించాలని అన్నారు. అదేవిధంగా మంచినీటి పైప్ లైన్ విస్తరణ, భూగర్భ డ్రైనేజీ పనులను కూడా వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, మహా ప్రస్తానం ఆకృతిలో స్మశాన వాటికను నిర్మించాలని, ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ సముదాయాలను పూర్తి చేయించి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడుతూ, విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పీ.ఎంశ్రీ నిధులతో అర్బన్ ఏరియాలోని ఆరు పాఠశాలల్లో చేపట్టిన పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయించాలని అన్నారు. పన్నులను నూటికి నూరు శాతం వసూలు చేస్తూ, ఇరిగేషన్ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అర్బన్ లో ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు వేగంగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు. కాగా, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌కు చేరిన పదవ తరగతి ప్రశ్న పత్రాలు

**సూర్య రెంజల్**

మండలంలోని పాఠశాలల పదవ తరగతి పరీక్ష ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్కు చేరినట్లు పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నిర్వహించబోయే 10వ తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాలు ను ప్రభుత్వం జిల్లా విద్యాశాఖ అధికారులు పంపించడంతో వాటిని పోలీస్ స్టేషన్లో భద్రపరచడం జరుగుతుందని, పరీక్షల సమయంలో అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, రేఖ, ఈశ్వర్, ఉపాధ్యాయులు ఆనంద్ తదితరులు ఉన్నారు.

## లింగంపేట్ మండల విద్యాధికారిగా అంజిల్ రెడ్డి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల విద్యాధికారిగా అంజిల్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.లింగంపేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతాయిపల్లి గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా విధులు నిర్వహించిన అంజల్ రెడ్డి ఆర్జెడి ఉత్తర్వులతో మండల విద్యాధికారిగా విధుల్లో చేరారు. ఇంతకుముందు మండల విద్యాధికారిగా కొనసాగిన షౌకత్ అలీ లింగంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడుగా కొనసాగనున్నారని సమాచారం

## బొల్లారంలో తాళం వేసిన ఇంట్లో దొంగతనం.

**సూర్య, నాగిరెడ్డిపేట్**



తాళం వేసిన ఇంట్లో దొంగతనం జరిగిన ఘటన మండలంలోని బొల్లారం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన గన్నారం దేవయ్య అనే వ్యక్తి గత జనవరి నెల నుండి జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లి ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. దేవయ్య ఇంట్లో ఎవరు లేని సమయంలో దొంగలు పడడంతో బాధితుడు డయల్ 100 నెంబర్ కు సమాచారం అందించారన్నారు. సమాచారం మేరకు ఎస్సై భార్గవ్ గౌడ్ బాధిత కుటుంబ ఇంటికి వెళ్లి పరిశీలించారు. గత గురువారం బాధితుడు దేవయ్య తన ఇంటికి వచ్చి ఇంటిని పరిశీలించగా బీరువా లో ఉంచిన 25 తులాల వెండి ఆభరణాలు కనిపించడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ జప్తు

**సూర్య మోపాల్**

ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను జప్తు చేసినట్లు ఎస్ఎచ్వో సుస్మిత తెలిపారు. నర్సింగ్ పల్లి మీదుగా కాస్బెంగ్ తండా వైపు వెళ్తుండగా పట్టుకొని ముదక్ పల్లికి చెందిన ట్రాక్టర్ యజమాని కందూరి జగదీష్, డ్రైవర్ రోహిత్, మరో వ్యక్తి గంగాధర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో  పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా సాగుతున్న తెలంగాణ తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాలు.

**సూర్య,బీర్కూర్**



గత నాలుగు రోజుల నుండి తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా, సుదర్శన హోమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పుష్ప దంపతులు సతి సమేతంగా యజ్ఞంలో పాల్గొన్నారు. ధ్వజ కుంభారాధన, పూరాణహుతి అనంతరం మాడవీధుల్లో భక్తుల సమక్షంలో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా పెద్ద ఎత్తున భక్తులతో శ్రీవారి మాడవీధులలో రథోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు  అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శంభు రెడ్డి, సర్పంచ్ అప్పారావు ఆలయ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, నరసరాజు పాల్గొన్నారు.

## మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన సర్పంచ్

**సూర్య రెంజల్**



ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మైనార్టీలు చేపట్టే ఉపవాసలనులో భాగంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ రెమ్మ భానుచందర్ తెలిపారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కళ్యాపూర్ గ్రామానికి చెందిన మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కులాల,మతాలకు అతీతంగా అందరూ కలిసి కూర్చుని భోజనం చేస్తారు. రోజంతా ఉపవాసం తర్వాత తీసుకుని ఈ భోజనాన్ని శరీరాన్ని ఉత్తేజపరుస్తుందని మైనార్టీ సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు ఇస్మాయిల్, రాజేష్, గ్రామస్తులు జనార్ధన్, నాగరాజు, రాజు, ప్రవీణ్, మైనార్టీ సోదరులు తదితరులు ఉన్నారు.

## మోతె గ్రామంలో జొన్నల కేంద్రం ఏర్పాటు చేయాలి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని మోతె గ్రామంలో జొన్నల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ సుజాత అశోక్ రావు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలకు స్పందించి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## గోపాల్ పేట పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన సిఐ.

**- ఇంటర్ పరీక్షల ప్రశాంతంగా నిర్వహించాలి**

**- ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గోపాల్ పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటర్ పరీక్షల నిర్వహణ విధానం, భద్రత ఏర్పాట్లను పరిశీలించి పరీక్ష ప్రశాంతంగా సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాబోయే పుష్కరాలకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలి

(మొదటి పేజి తరువాయి)

పూర్తి స్థాయిలో ఏర్పాట్లు మీద దృష్టి సాదించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఆశ్రమ వ్యవస్థాపకులు సీతారాం త్యాగి మహారాజుతో మాట్లాడి పుష్కర ఘాట్ల వివరాలను తెలుసుకున్నారు. ఆయన వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, తహసిల్దారు శ్రావణ్ కుమార్, ఎంపీడీవో కమలాకర్, సర్పంచ్ షేక్ గియాసోద్దీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషన్ రెడ్డి, ఉపసర్పంచ్ నాగేష్, మాజీ సర్పంచ్ జావిద్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, కళ్యాపూర్ సర్పంచ్ భానుచందర్, కాంగ్రెస్ నాయకులు కుర్మే శ్రీను, నితిన్, శ్రీకాంత్, పురుకాన్, రవి, ఆయా శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టాలి

(మొదటి పేజి తరువాయి)

ఎట్టి పరిస్థితుల్లోనూ తవ్వకాలు చేపట్టరాదని కఠినంగా ఆదేశించారు. అదేవిధంగా మంజీరా నదిలో మూడు పట్టా భూములు జిల్లా కలెక్టర్ ఆమోదం పొందినట్లు తెలియజేసారు.వ్యవసాయ భూముల్లో ఉన్న ఇసుక మట్టెల తొలగింపు యాంత్రిక పద్ధతిలో కాకుండా కేవలం మానవ శక్తితో మాత్రమే నిర్వహించాలని, ట్రాక్టర్ల ద్వారానే రవాణా చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రక్రియకు మండల వ్యవసాయాధికారి మరియు స్థానిక తహసీల్దార్ (ఎంఆర్ఓ)లకు అధికారాలుఅప్పగించబడినట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన ధర చెల్లించి మాత్రమే ఇసుక తొలగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు నష్టం కలగకూడదని గట్టిగా సూచించారు.జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా ఇసుక లేదా గ్రావెల్ తవ్వకం, రవాణా జరుగుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే సుమోటో కేసులు నమోదు చేయాలని కలెక్టర్ గారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అక్రమ రవాణా లేదా తవ్వకాలు జరిగిన పక్షంలో సంబంధిత వాహనాలను సీజ్ చేయడం, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం మరియు సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. అక్రమ ఇసుక మరియు గ్రావెల్ తవ్వకాల నియంత్రణపై కలెక్టర్ గారు స్పందిస్తూ ఇటువంటి అక్రమ కార్యకలాపాలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు.ఈ బాధ్యత కేవలం రెవెన్యూ శాఖ మరియు గనుల శాఖకే పరిమితం కాదని, పోలీసు శాఖ, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో కలిసి ఒకే వేదికపై పనిచేసి అక్రమ తవ్వకాలు మరియు రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఇసుక నిర్వహణ పూర్తిగా పారదర్శకంగా, నియంత్రితంగా అమలు కావాలని కలెక్టర్ శ్రీమతి ఇల త్రిపాఠి గారు స్పష్టం చేశారు.    ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, మైనింగ్ ఏ.డీ సంజయ్ కుమార్, రెవెన్యూ పోలీస్ ఇరిగేషన్ ఆర్.డబ్ల్యూ.ఎస్, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, గ్రౌండ్ వాటర్, హౌసింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో ప్రధానోపాధ్యాయుడు రవీందర్ శర్మ మృతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన మెంగారం రవీందర్ శర్మ 59 అనే ప్రధానోపాధ్యాయుడు గుండె పోటుతో శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు.లింగపేట్ మండలంలోని లింగంపల్లి ప్రాథమీక పాఠశాల  ప్రధానపాధ్యాయుడుగా,పిఆర్టియు మండల అధ్యక్షుడుగా కొనసాగుతూ గుండె పోటుతో అకాల మరణం పొందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నయి.అయన ఉపాధ్యాయ వృత్తిలో గత 37 సంవత్సరాలుగ పలు పాఠశాలలో విధులు నిర్వహించారు. అయన వద్ద చదువుకున్న విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయిలో స్థిరపడి ఉద్యగాలు చేస్తున్నారు. ఉపధ్యాయుడిగానే కాకుండా పురోహితుడిగా ధర్మ సందేహాలు తీరుస్తూ చిన్న,పెద్ద తేడా లేకుండా చిరునవ్వుతో అందర్ని పల్కరించే వారు రవీందర్ శర్మ,ఉపాధ్యాయ వృత్తిలో అలుపెరిగాని సేవలందించి పిఆర్టియు సంఘంలో విశేష్ సేవలందించిన భీష్మ పితామహుడు రవీందర్ శర్మ అని అయన సేవలు ఉపధ్యాయ సంఘలు ప్రతినిధులు కొనియాడారు.రవీందర్ శర్మ సార్ కుమారులు సౌమిత్ రాజ్,పెద్ద కుమారుడు దుబాయ్,చిన్న కుమారుడు చందు కెనడాలో ఉండడంతో వారి రాక అనంతరం అంత్యక్రియలను నేడు లింగంపేట్ లో నిర్వహించడం జరుగు తుందని బంధువులు తెలిపారు.పిర్టీయు ఉద్యోగం సంఘాలు, ఉపాధ్యాయులు, పలువురు నాయకులు,సార్ పూర్వ విద్యార్థులు అతని పార్థివ దేహానికి ప్రగాఢ సంతాపం ప్రకటించి నివాళులు అర్పించారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు

**సూర్య బాల్కొండ**

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు విశ్వతేజాస్ ఫౌండర్ తిరునగరి శ్రీహరి చే లైఫ్ కోచ్. విద్యార్థులు అవసరమైన నిపుణత వ్యక్తిత్వ వికాసం , మరియు యంగ్ మైండ్స్ కౌన్సెలింగ్.పాఠశాల విద్యార్థులకు, స్ఫూర్తిదాయకమైన తరగతులు, మోటివేషనల్ సెషన్స్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఈ కార్యక్రమం ఆద్యాంతము అత్యంత ఉత్సాహంగా కొనసాగింది, విద్యార్థులలో ఎంతో ప్రేరణ ప్రేరణను నింపిందని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు **టెక్నాలజీ ప్రభావం:** నిత్యజీవితంలో మార్పులు, సానుకూల దృక్పథం తదితర అంశాలను విద్యా ర్థుల్లో పేర్పొందించడానికి ఆయన ప్రయత్నిం చారు. అనునిత్యం జరుగుతున్న మార్పులకి, పిల్లల్లో చోటుచేసుకుంటున్న టెక్నాలజీ వ్యసనం లాంటి వాటినుండి మేలుకొలుపడానికి . ప్రయ త్నించినందుకు. మండల విద్యాశాఖ అధికారి మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీహరి తిరునగరి కి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా




పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో విద్యార్థుల మానసిక , వ్యక్తిత్వ వికాస పరిణితి కోసం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించడం జరిగింది. సమాజంలో మారు తున్న పోకడలకు, విద్యా వ్యవస్థలో అనునిత్యం జరుగుతున్న మార్పులకి, పిల్లల్లో చోటుచేసు కుంటున్న టెక్నాలజీ వ్యసనం లాంటి . విశ్వతే జాస్ ఫౌండర్ ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు లైఫ్ కోచ్ తిరునగరి శ్రీహరి "విజన్ టు విక్టరీ" అనే అంశంపై మాట్లాడుతూ విద్యార్థులు పోటీ ప్రపంచంలో తట్టుకోవాలంటే సృజనాత్మకత,వారు చేసే పనులలో అనుశాసనం, క్రమశిక్షణ , ఆత్మవిశ్వాసం అత్యవసరమని కథల ద్వారా కళ్ళకు కట్టినట్లు వివరించారు. విద్యార్థులు ఏర్పరచుకునే లక్ష్యం స్పష్టంగా ఉండాలని అనుక్షణం లక్ష్యాన్ని స్మరిస్తూ సాధన చేయాలని తల్లి తండ్రి గురువులకు గౌరవం ఇవ్వాలని మనకు సహాయం చేసే వారిపట్ల నిత్యం కృతజ్ఞత తో మెదలాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరూ కూడా ఆయన యొక్క స్ఫూర్తిదాయక ప్రేరణ తన్మయత్వంలో మునిగిపోయారు విద్యార్థులు కంట తడిపెట్టారు తమ తల్లిదండ్రులు తమ కొరకు పడుతున్న కష్టాలను గురుతేరిగి తాము కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతామని ఆయన ముందు ప్రతిజ్ఞ చేశారు పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో తమ తల్లిదండ్రులు కలలుగన్న కలలను నెరవేరుస్తామన్నారు అనంతరము ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా శాలువా ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య బాల్కొండ /మెండోరా**



మెండోరా మండలం పోచంపాడ్ గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణం కోసం శుక్రవారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ సంకోజి లక్ష్మీనారాయణ మరియు వారి కుమార్తె స్వరూప భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ నిర్మాణం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత అభివృద్ధి చెందుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తిని దేవరాజ్, కట్కం రాజేశ్వర్, బసవయ్య, చంద్రమౌళి, యాదగిరి గౌడ్, సంగీత్ గోపి గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముప్కాల్ మండల నూతన విద్యాధికారిగా మొగిలి గంగారాం

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ముప్కాల్ మండలం నూతన విద్యాధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన మొగిలి గంగారాం. ప్రస్తుతం ఈయన ముప్కాల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. అభినందనలు తెలిపిన పలువురు. ముప్కాల్ మండల నూతన విద్యాశాఖాధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన యం.గంగారాంకు పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలిపిన వారిలో ముప్కాల్, రెంజర్ల ఉన్నత పాఠశాలల ప్రధానొపాధ్యాయులు జె.రవి కుమార్, పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు కొత్తపల్లి శ్రీనివాస్, కొండ్రు నవీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నరేందర్, ప్రసాద్, లక్ష్మణ్, శ్రీనివాస్, నరేష్, సురేష్ మండల అసోసియేట్ అధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే యూరియా అందించాలి

**- రోడ్డుపై బైఠాయించిన రైతులు**

**సూర్య- నవీపేట్**



యూరియా బుకింగ్ యాప్ ఇబ్బందులు, ఎరువుల కొరతతో విసిగిపోయిన రైతులు పాత పద్ధతిలోనే యూరియా పంపిణీ చేయాలని కోరుతూ మండల కేంద్రంలో గల బాసర ప్రధాన రహదారిపై రైతులు శుక్రవారం భారీ రాస్తా రోకో నిర్వహించారు. యూరియా యాప్ సాంకేతిక సమస్యలు, ఆలస్యంతో పంటలు ఎండిపోతున్నాయని వెంటనే తగినంత యూరియా అందుబాటులో ఉంచి అందించాలని రైతుల ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా యాప్ ఇతర ఆంక్షలు లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా పాత పద్ధతిలోనే నేరుగా యూరియా రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. యూరియా గోదాములకు సరఫరా అయిందని తెలుసుకొని బుకింగ్ యాప్ ఓపెన్ చేసి చూసేసరికి స్టాక్ అయిపోయినట్టు యాప్ లో కనిపించడంతో రైతులు అసహనానికి గురవుతున్నారు. యూరియా బస్తాలు క్షణాల్లో అయిపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా యాప్ తో విసిగిపోయిన రైతులు నేరుగా బాసర ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వరి పైర్లు కీలక దశలో ఉన్న సమయంలో యూరియా అందక పంట దిగుబడి తగ్గిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నూతనంగా సృష్టించిన యూరియా యాప్ వలన చదువురాని, స్మార్ట్ ఫోన్ లేని రైతులు యూరియా అందుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూరియా యాప్ విధానాన్ని తొలగించి, రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచి పాత పద్ధతిలోనే సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డుకి ఇరువైపులా ట్రాఫిక్ స్తంభించి అంతరాయం ఏర్పడడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి రాస్తారోకో విరమింప చేశారు.

# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు శుక్రవారం కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముంతాజ్బోద్దీన్, స్థానిక సర్పంచ్ ఏట్టెం మహేష్ యాదవ్, రెవెన్యూ అధికారులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు దనేష్, రామకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి ర్యాలీని విజయవంతం చేయండి

**- మాజీ మేయర్ ధర్మపురి సంజయ్**

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ నగరంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు నగర మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ శనివారం శాంతి ర్యాలీ చేపట్టారు. గత కొంతకాలంగా అన్ని వర్గాలు ఒకటేనన్న నినాదంతో ధర్మపురి సంజయ్ ముందుకు సాగుతున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలకు ముందు హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ చేసిన నినాదం ఫలితాన్నిచ్చాయి. కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎం కలయిక వెనుక ధర్మపురి సంజయ్ కృషి ఎంతగానో ఉందన్న ప్రచారం జరుగుతుంది. ఇందులో భాగంగానే శనివారం చేపట్టిన శాంతిర్యాలీకి భారీగా తరలి వచ్చి విజయవంతం చేసి ఐక్యతను చాటుకోవాలని ధర్మపురి సంజయ్ పిలుపునిచ్చారు. కుల మతాలు ముఖ్యం కాదని అభివృద్ధి మన లక్ష్యమని సంజయ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మన శాంతి మన బాధ్యత అనే నినాదంతో శాంతి ర్యాలీకి మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ నెల 28 వ తేదీన జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ నుండి బస్టాండ్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా జరిగే ఈ ర్యాలీలో జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. నేడు కులమత ఘర్షణలతో రాజకీయ పార్టీలు లబ్ధి పొందాలని చూస్తున్నా యన్నారు. సర్వేజనో సుఖినోభవంతు, మేరాభరత్ మహాన్, హిందూ, ముస్లిం, సిఖ్, సిపాయి ఆపాస్ మే భాయ్ భాయ్ నినాదలు చేస్తూ ముందుకు సాగాలన్నారు. గతంలో దివంగత నేత ధర్మపురి శ్రీనివాస్ చేసిన అభివృద్ధినే తాను కోరుకుంటున్నానని, అలాంటి అభివృద్ధి జరగాలంటే కుల మతాలకు అతీతంగా అందరూ ఐక్యమంగా ముందుకు సాగాలన్నారు. తాను చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని నిజామాబాద్ ప్రజలను ధర్మపురి సంజయ్ కోరారు.

# ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణం పనులకు భూమి పూజ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం కిసాన్ నగర్ ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణం పను లకు శుక్రవారం స్థానిక సర్పంచ్ రామరాజు గౌడ్ భూమి పూజ చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సహకారంతో రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి మంజూరు చేసిన నాలుగు లక్షల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మా ణం పనులు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. మండల టిఆర్ఎస్ అధ్యక్షు డు ప్రవీణ్ రెడ్డి, ఉప సర్పంచ్ స్వామి, మైనారిటీ తంజీం కమిటీ అధ్యక్షుడు మస్రత్, సభ్యులు హమీద్, ముజీబ్, నియాజ్ హుస్సేన్, మోహిద్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు శరత్, టిఆర్ఎస్ నాయకులు షేక్ రహీముద్దీన్, షేక్ బాబా, యూసుఫ్, షాదుల్లా, మూతిరామ్, చంద్రముని తదితరులు కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు మండల టిఆర్ ఎస్ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సర్పంచ్ రామరాజు గౌడ్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం

**సూర్య ఇందూరు**



ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళా సోదరీమ ణులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చెయ్యటం జరిగింది మహాలక్ష్మి, మహా సరస్వతి, మహాకాళి అమ్మవార్లకు భక్తితో పూజలు నిర్వహించి అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి నెల చివరి శుక్రవారం భక్తితో పూజ కార్యక్రమాలు మరియు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఉంటుందని ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకురి సాయిబాబు తెలిపారు ప్రజలంతా సుభిక్షంగా ఉండేలా, పాడి పంటలు సమృద్ధిగా ఉండేలా, ప్రజలంతా ఆయురా రోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండేలా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం కుంకుమార్చన లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత సభ్యులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మత ప్రచారం ఆరోపణలు..?

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో హోమియోపతి విభాగంలో మత ప్రచారం జరుగుతోందని ఆరోపణలు వెలువడ్డాయి. పద్మశ్రీ అనే వైద్యురాలు ఆసుపత్రికి వచ్చే రోగులకు బైబిల్ చదవాలని, క్రైస్తవ మతంలోకి మారాలని సూచిస్తూ ప్రచారం చేస్తున్నారని రాజంపేట హిందూ వాహిని ప్రతినిధులు పేర్కొన్నారు. రోగుల సమస్యలు తొలగిపోతాయని చెబుతూ మత మార్పిడికి ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని వారు రాజంపేట మెడికల్ ఆఫీసర్ను కలిసి మెమొరాండం సమర్పించారు. సంబంధిత వైద్యురాలిపై విచారణ జరిపి చర్యలు తీసుకోకపోతే డీఎంహెచ్ఓ మరియు జిల్లా కలెక్టర్ను కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఆసుపత్రుల్లో మత ప్రచారం అనవసరమని, ప్రజలకు వైద్య సేవలే అందాలని వారు డిమాండ్ చేశారు.

# నూతన విద్యా విధానం తోనే సమగ్ర విద్యా వికాసం

## -కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సెమినార్ లో పలువురు వక్తల అభిప్రాయం

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**

నూతన విద్యా విధానంతోనే సమగ్ర విద్య వికాసం ఏర్పడుతుందని పలువురు వక్తలు శుక్రవారం కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాతీయ సెమినార్లో తమ అభిప్రాయాలను వ్యక్తం పరిచారు.ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో 'ది నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ ఎన్ఈ పి 2020 : ఏ ట్రాన్స్ఫర్మేటివ్ షిఫ్ట్ ఇన్ ఇండియన్ ఎడ్యుకేషన్' అనే అంశంపై రాజనీతి శాస్త్రంలో రెండు రోజుల జాతీయ సెమినార్ అట్టహాసంగా ప్రారంభమైంది. జ్యోతి ప్రజ్వలన, విద్యార్థినుల స్వాగత నృత్యం, సెమినార్ ,సావనీర్ ఆవిష్కరణతో కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యా రంగంలో వస్తున్న మార్పులు, పరిశోధనల ప్రాముఖ్యతను వివరించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఇలాంటి సెమినార్లు విద్యార్థులకు, పరిశోధకులకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. డా. డి.ఎస్.ఆర్. రాజెందర్ సింగ్ (జాయింట్ డైరెక్టర్, కళాశాల విద్య) నూతన విద్యా విధానం మానవాళి అభివృద్ధికి దోహదపడుతుందని, విద్యార్థులు కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవడం అత్యవసరమని సూచించారు. డాక్టర్ కె. కిష్టయ్య (కన్వీనర్&వైస్ ప్రిన్సిపల్):ఈ జాతీయ సెమినార్ ముఖ్య



ఉద్దేశ్యాన్ని మరియు ఆవశ్యకతను వివరించారు. దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థలో వస్తున్న సమూల మార్పులను అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులకు చేరువ చేయడమే ఈ సెమినార్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల్లో సృజనాత్మకతను, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడానికి నూతన విద్యా విధానం ఏ విధంగా ఉపయోగపడుతుందో ఈ రెండు రోజుల చర్చా వేదిక ద్వారా స్పష్టత వస్తుందని తెలిపారు.ప్రొఫెసర్ ఎన్.నర్సింహారెడ్డి (రిటైర్డ్ ప్రొఫెసర్, ఓ.యు): మన భారతీయ విద్యా మూలాలు ప్రాంతీయ భాషల్లో ఉన్నాయని, ప్రస్తుత వ్యవస్థలో లోపిస్తున్న ఆ మూలాలను నూతన విద్యా విధానం ద్వారా తిరిగి పొందవచ్చని తెలిపారు. ప్రొఫెసర్ యాదగిరి (రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్) నేటి యువత తక్కువ సమయంలో ఎక్కువ జ్ఞానాన్ని ఆశిస్తున్నారని, దానికి అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు అవసరమని అన్నారు.ప్రొఫెసర్ భూక్య వీరభద్రం తమిళనాడు వర్సిటీ భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరాలంటే ప్రాచీన విజ్ఞానానికి కాలానుగుణ సాంకేతికతను జోడించాలని పిలుపునిచ్చారు.ప్రొఫెసర్ డా. కృష్ణారెడ్డి కేంద్రీయ విద్యాలయం,హైదరాబాద్ ప్రాంతీయ భాషలు, సంస్కృతులతో కూడిన పాఠ్యాంశాల అవసరాన్ని నొక్కి చెప్పారు.

డా. బి. జగన్నాథం,గుజరాత్ వర్సిటీ గతంలో అనేక కమిషన్లు వచ్చినప్పటికీ, నేటి కాలానికి అనుగుణంగా ఎన్ఈపి మరింత సానుకూల మార్పులను తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సంగి రమేష్, మహేశ్వరం, విజయ లక్ష్మి గంభీరావుపేట ప్రిన్సిపాల్, వికసిత్ భారత్-2047 లక్ష్యంలో భాగంగా యువత సాంకేతికతను అందిపుచ్చుకోవాలని,నలంద వంటి ప్రాచీన వర్సిటీల విజ్ఞానంతో పాటు ఆధునిక విధానాలను నేర్చుకోవాలని కోరారు.మధ్యాహ్నం జరిగిన నాలుగు టెక్నికల్ సెషన్లలో వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. అనంతరం సెమినార్కు విచ్చేసిన అతిథులను కళాశాల తరపున శాలువా, జ్ఞాపిక, పూల మొక్కలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెస్ డబ్ల్యూ విద్యార్థి బి.స్వామి తన గాత్రంతో తెలంగాణ గీతాన్ని మంత్రముగ్ధంగా ఆలపించా రు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్

**సూర్య,లింగంపేట్**



కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త పార్టీ అధిష్టానం మేరకు పనిచేసేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు.అయన శుక్రవారం లింగంపేట్ మండలంలోని మాలోత్ తండా,పర్మల్లా గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు.పర్మల్లా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఈర్ల శ్రీనివాస్, మాలోత్ తండా గ్రామ కమిటి అధ్యక్షునిగా మాలోత్ మోహన్, ఉపాధ్యక్షునిగా బన్సీ లను కార్యకర్తల కోరిక మేరకు ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.వారికి శాలువ కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ అధ్యక్షుడు పార్టీ అధిష్టానం మేరకు పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు బన్నీ సక్రు నాయక్,మండల కాంగ్రెస్ నాయకులు వంజరి ఎల్లమయ్య,నగేష్, సాయికుమార్,అయ్యపల్లి తండా సర్పంచ్ పూల్ సింగ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లండన్ అగ్ని ప్రమాదంలో ఏపీ వాసితోపాటు తెలంగాణ వాసి మృతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



లండన్ లోని క్రొడియన్ డప్పాస్ హిల్స్ ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి దాటాక జరిగిన అగ్ని ప్రమాదంలో తెలంగాణకు చెందిన కామినేని సాయి శ్రీకర్ 36 తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనలో ఒకరు సంఘటన స్థలంలోనే మృతి చెందగా మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనలో గాయపడిన ఇద్దరినీ తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ పట్టణానికి చెందిన,27 ఏళ్ల కామినేని సాయి శ్రీకర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం రెండో అంతస్తుల నివాసం ఉంటున్న వీరు రూమ్లో గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగాయి గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మొదటి అంతస్తుకు మంటలు దట్టమైన పొగ వ్యాపించడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.మృతుడు నిజామాబాద్ పట్టణానికి చెందిన కామినేని ప్రసాద్ కామినేని రేణుక ఇలా ప్రథమ కుమారుడు వీరికి ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నట్లు తెలిసింది. తెలంగాణలో బీటెక్ పూర్తి చేసుకొని ఎమ్మెస్ కొరకు లండన్ బయలుదేరాడు. స్నేహితుల వద్ద ఉంటూ ప్రైవేట్ పార్ట్ టైం జాబ్ చేస్తూ స్నేహితుల రూమ్ లో ఉంటున్నాడు. ఈ క్రమంలో కుమారుడు సాయి శ్రీకర్ లండన్ లో ప్రస్తుతం అక్కడ ఎంఎస్ పూర్తి చేసి హోటల్ మేనేజ్మెంట్ లో పార్ట్ టైం ఉద్యోగం చేస్తున్నాడు. అమ్మానాన్నలు కోటి ఆశలు పెట్టుకున్న సాయి శ్రీకర్ అప్పుడే నూరేళ్లు నిండిపోయాయి. నిజామాబాద్ జిల్లాలో ఈ వార్త దావానముల తెలియడంతో తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు ఒక్కసారిగా కన్నీరు మున్నీరయ్యారు. కుటుంబ సభ్యులు సాయి శ్రీకర్ భౌతిక దేహాన్ని ఇండియాకు త్వరగా రప్పించేందుకు స్థానిక ఎంపి ధర్మపురి అరవింద్ ద్వారా అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.అధికారులు ఏమో సుమారు ఒక నెల టైం పడుతుందని అనడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా స్థానిక నాయకులు కల్పించుకొని సాయి శ్రీకర్ మృతదేహాన్ని త్వరగా ఇండియాకు రప్పించాల్సిందిగా పలువురు కుటుంబ సభ్యులు స్థానిక ఎంపీ అరవింద్ ను ప్రాధేయపడుతున్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య బాల్కొండ /మెండోరా**

మెండోరా మండలం పోచంపాడ్ గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్ర హ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణం కోసం శుక్రవారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు.శ్రీ సంకోజి లక్ష్మీనారాయణ మరియు వారి కుమార్తె స్వరూప భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సమగ్ర శిక్ష గ్రాంట్లు పియం శ్రీ నిధులు మార్చి మొదటి వారంలో పనులను పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




సమగ్ర శిక్ష గ్రాంట్లు – పీఎం శ్రీ నిధులు మార్చి మొదటి వారంలోగా ఖర్చు చేయాలి

సమగ్ర శిక్ష గ్రాంట్లు పీఎం శ్రీ పథకం కింద మంజూరైన నిధులను మార్చి నెల మొదటి వారంలోగా పూర్తిగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎంఈఓలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఎం ఈ ఓ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలోని అన్ని పీఎం శ్రీ పథకం కింద పాఠశాలల్లో సివిల్ వర్క్సుతో పాటు ఇతర ఇంటర్వెన్షన్ల వారీగా కేటాయించిన నిధులను వచ్చే నెల మొదటి వారంలోగా పూర్తిగా ఖర్చు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి మొదటి వారంలో నిబంధనలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించి, సివిల్ పనులు పూర్తి చేసి, సంబంధిత బిల్లులను ట్రెజరీలో సమర్పించాలని ఆదేశించారు. అవసరమైతే ట్రెజరీ అధికారులతో సంప్రదించి, పూర్తయిన పనులకు సంబంధించిన నిధులు వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని, నిర్దేశిత గడువులోగా మొత్తం పనులు పూర్తి చేసి నిధులు వినియోగించాలని ఎంఈఓలకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల వారీగా పనుల పురోగతిని ఎంఈఓలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, టీఎస్డబ్ల్యూఐ ఇంజినీర్ సంతోష్,ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ అధ్యక్షుడికి ఘనసన్మానం


**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలం పోల్కంపేట్ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ అధ్యక్షుడు మాసుల కృష్ణమూర్తిని గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంగెపు వంశీ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబెర్ కీసర అజయ్,కందుకూరి సునిల్ గౌడ్,గూని ల్లేశం,పిట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ పార్థసింహారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశా ల జూనియర్ కళాశాల లో శుక్రవారం ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఆర్డిఓ పార్థసింహారెడ్డి తనిఖీ చేశారు పరీక్ష సెంటర్ ను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం మోడల్ కళాశాల ప్రిన్సిపల్ గాంధీతో మాట్లాడారు పరీక్షలు రాస్తున్న విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు పరీక్షలు రాస్తున్న మొదటి సంవత్సర ఇంగ్లీష్ పరీక్ష కు 230మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 218 మంది పరీక్షకు హాజరయ్యారు 12 మంది పరీక్షకు హాజరు కాలేదని ప్రిన్సిపల్ గాంధీ చీఫ్ సూపరిడెంట్ రాజశేఖర్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పద్మ లు తెలిపారు

# వివాహిత మృతి పై కేసు నమోదు

## - దర్యాప్తు చేస్తున్న ఎస్సై బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని కళ్యాణి గ్రామానికి చెందిన లావణ్య వయస్సు (26) తన అత్తమామ లకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఎల్లారెడ్డి ఆసుపత్రికి వెళ్లగా, వారిని తీసుకురావడానికి లావణ్య భర్త వెళ్లడంతో, ఇంట్లో ఎవరులేనిది చూసి ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకుందని కొన ఊపిరితో ఉందేమో అని భర్త , గ్రామస్థులు, ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే మృతి చెందినది అని వైద్యుల నిర్ధారించినారని పిర్యదురాలుకు తమ బంధువుల ఫోన్ ద్వారా సమాచారం తెలియడం తో పిర్యదూరాలు వచ్చి చూసేసరికి కూతురు శవం మార్చురీ లో ఉంది. మా కూతురు ఆరోగ్యం సరిగా లేదని పుట్టింటికి వెళ్తానంటే భర్త పంపలేదని పిర్యాదు లో తెలిపారు. మా కూతురు మృతి పై అనుమానం ఉందని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. మృతురాలి తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ బొజ్జ మహేష్ తెలిపారు. మృతురాలీ కి ఒక కూతురు, కుమారుడు ఉన్నారని తెలిపారు